ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 13
సంచిక : 78
పేజీలు : 3
శనివారం, నవంబర్ 01, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## చింతూరు పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్

**టీ.మీడియా,అక్టోబర్31,చింతూరు:**చింతూరు పోలీస్ స్టేషన్ ఆవరణంలో శుక్రవారం ఓపెన్ హౌస్ నిర్వహించారు. పోలీసులు ఉపయోగించే ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయుధాల్లో ఏకే 47, 2ఇంచ్ మోటర్, 303, రైఫిల్స్, ఇన్సాస్, వాటి వినియోగం గురించి సోదాహరణంగా వివరించారు. అలాగే వాకి టాకీ, డ్రోన్ కెమెరా లు వినియోగం, అది పనిచేసే విధానం గురించి వివరించారు. ఈ సందర్భంగా ఇటీవల హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే ఏపీ ఆర్ ప్రిన్సిపాల్ కు, ఏపీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులకు, శ్రీ భాస్కర విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ వేణుగోపాల్ కు జ్ఞాపికలను అందజేశారు. అలాగే పోలీస్ శాఖలో



మిగతా 3లో

## సీపీఐ(ఎం) రాష్ట్ర నేత సామినేని రామారావు

# దారుణ హత్య



- తమ్మినేని, జాన్‌వెస్లీ, పోతినేని నివాళి

**టీ మీడియా, అక్టోబర్ 29, చింతకాని /ఖమ్మం బ్యూరో**

సీపీఐ(ఎం) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు, రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సామినేని రామారావు(73)ను శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తులు అత్యంత కిరాతకంగా కత్తులతో పొడిచి హత్య చేసిన ఘటన చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో చోటు చేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు సామినేని రామారావు శుక్రవారం ఉదయం ఐదు గంటల సమయంలో నిద్ర నుంచి లేచారు. ఇంటి పనులు చేసి కొద్దిసేపు ఇంటి ముందే వాకింగ్ చేశారు. 5:30 - 6 గంటల మధ్యలో తన ఇంటి ఆవరణలోనే ఉన్న కొట్టంలో కోళ్లను విడిచి పెట్టేందుకు వెళ్లాడు. ఒక కోళ్లతట్టను తీస్తున్న

### నా భర్తను కాంగ్రెస్ గుండాలే హత్య చేశారు : స్వరాజ్యం

సమయంలో హంతకులు వెనుక వైపు నుంచి రామారావుని కత్తులతో పొడిచారు. ఆ సమయంలో హంతకులకు, రామారావుకు పెనుగులాట జరిగినట్లు సంఘటన స్థలాన్ని బట్టి తెలుస్తున్నది. కత్తులతో పొడవడంతో పేగులు బయటికి వచ్చాయి. శరీరంపై సుమారు 8 నుంచి 10 కత్తిపోట్లు ఉన్నాయి. హత్య సమయంలో రామారావు హంతకులతో ధైర్యంగానే పోరాడినట్లు తెలుస్తున్నది. హంతకులకు సంబంధించి ఓ షర్టు చినిగి రామారావు చేతిలో ఉంది. సంఘటన సమయంలో రామారావు పెద్ద ఎత్తున కేకల వేయడంతో తన ఇంటి ముందు ఉన్న హెూటల్ యజమాని అక్కడికి వచ్చేలోపే నిందితులు అక్కడ నుంచి పారిపోయారు. రామారావు రక్తపు మడుగులో పడి ఉండటాన్ని చూసి వెంటనే రామారావు భార్య స్వరాజ్యాన్ని లేపాడు. భార్య వచ్చి చూడగా అప్పటికే రామారావు రక్తపు మడుగులో మృతి





చెంది ఉన్నాడు. ఈ సంఘటన దహనంలా వ్యాపించడంతో పెద్ద ఎత్తున గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకున్నారు.

ఖమ్మం సీపీ సునీల్ దత్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. సుమారు మూడు గంటల పాటు ఘటనపై విచారణ నిర్వహించారు. రాజకీయ హత్య కావటంతో సీపీ పెద్ద ఎత్తున పోలీసు బలగాలను రంగంలోకి దింపారు. రామరావు భార్య స్వరాజ్యంను జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. తన భర్తను రాజకీయ కక్షలతో కాంగ్రెస్ గుండాల

మిగతా 3లో



## భారీగా టేకు దుంగల పట్టివేత..

**టీ.మీడియా,అక్టోబర్31,వెంకటాపురం:** మండల పరిధిలోని ఆలుబాక అటవీ సెక్షన్ కొత్త గుంపు బీట్ పరిధిలో గురువారం రాత్రి 17 టేకు దుంగలను పట్టుకున్నట్లు వెంకటాపురం అటవీ రేంజ్ అధికారి వంశీ తెలిపారు. చత్తీస్గడ్ సరిహద్దుల గుండా ఈ ప్రాంతంలో టేకు కలప అక్రమ రవాణా జరుగుతున్నట్లు అందిన సమాచారం మేరకు అటవీ సిబ్బందితో దాడులు నిర్వహించగా రూ.నాలుగు లక్షల విలువైన 17 టేకు దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. చత్తీస్గడ్ సరిహద్దు ప్రాంతంలోని అడవుల నుండి కొందరు స్మగ్లర్లు చెట్లను నరికి టేకు కలపను ఈ ప్రాంతంలో నిల్వ ఉంచి ఇక్కడ నుండి వరంగల్, భూపాల్ పల్లి, హైదరాబాద్ ప్రాంతాలకు దుంగలను సరఫరా చేస్తునట్లు తెలిపారు. వెంకటాపురం అటవీ రేంజి సిబ్బందితోపాటు బేస్ క్యాంపు సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. పట్టుకున్న టేకు దుంగలను అటవీ రేంజ్ అధికారి కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు.



## రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్లే

**టీ మీడియా ,అక్టోబర్ 31, ముదిగొండ :**ఖమ్మం రూరల్ పోలీస్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరంలో విశేష స్పందన కల్పించి తనదైన ముద్ర వేసుకున్న సిఐ మురళి. లిరక్తదానం చేసేందుకు మండలం నుంచి అధిక సంఖ్యలో

3లో

## పాత లింగాల చెరువు కట్టకు తక్షణమే మరమ్మతులు చేపట్టండి

- రైతులకు నష్టం వాటిల్లకుండా చూడండి..
- అధికారులను ఆదేశించిన శాసన సభ్యులు కోరం కనకయ్య

**టీ మీడియా ,అక్టోబర్ 31, కామేపల్లి** :మండలంలోని పాత లింగాల చెరువు కట్టకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన మండలంలోని పాత లింగాల చెరువుకట్టను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల ఈ చెరువు కట్ట క్రుంగటం జరిగిందని కట్టను తక్షణమే మరమ్మతులు చేపట్టి చెరువు క్రింద రైతులకు నష్టం వాటిల్లకుండా చూసే విధంగా అధికారులు



కృషి చేయాలని ఆదేశించారు. మండలంలో ఇరిగేషన్ అధికారులు అన్ని చెరువులు, కుంటలు పరిశీలించాలని ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

**శ్రీనువాస్ మృతదేహానికి శాసనసభ్యులు కనకయ్య నివాళులు**

పాత లింగాల చెరువులో చేపల వేటకు వెళ్లి వరద ఉధృతికి గల్లంతై మృతి చెందిన గోవింద్రాల గ్రామ యువకుడు బానోత్ శ్రీనువాస్ పార్థీవ దేహానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు ఓదార్చి అండగా ఉంటానని పశు హమ్మద్,ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాము, రాంబాబు,లక్ష్మయ్య, చింటూ స్థానిక రైతులు ఉన్నారు.



# కోతులు, కుక్కల బెడద నుంచి కాపాడాలని ధర్నా




**టీ.మీడియా,అక్టోబర్31,కొత్తగూడెం :** కోతులు, కుక్కల వల్ల పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటి దాడుల వల్ల మహిళలు, చిన్నారులు గాయాలపాలవుతున్నారని సీపీఎం పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు అన్నారు. శుక్రవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మున్సిపల్ డీఈ రవి కుమార్ కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. అనేకసార్లు కార్పొరేషన్ అధికారులను కలిసి విన్నవించినప్పటికి స్పందించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోతులు, కుక్కలు పట్టుకోవడం కోసం కేటాయించిన నిధులను కూడా అధికారులు స్వాహా చేసి నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం శోచనీయమన్నారు.కిన్నెరసాని మంచి నీరు ప్రతి రోజు ప్రజలకు అందించాలని నీటి సమస్య తీవ్రంగా ఉందని అయినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహించడం పట్ల ప్రజలు అనేక పాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన పైప్ లైన్ కోసం గుంతలు తవ్వి వదిలేయడం వల్ల ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్య పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇంటింటి చెత్త ఎత్తేందుకు కూడా వాహనాలు సకాలంలో రాకపోవడం వల్ల వీధులన్నీ దుర్గంధం వెదజల్లి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అదే విధంగా బ్లీచింగ్, ఫాగింగ్ చేయాలని, గుంతలమయంగా మారిన రోడ్లకు మరమత్తులు వెంటనే చేయాలనీ, సమస్యలన్నింటినీ త్వరగా పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున మున్సిపల్ కార్పొరేషన్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. అలాగే గతంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నివాసం ఉంటున్న బైండ్ల కుటుంబాలను రామవరం ప్రాంతానికి తరలించారని అక్కడ కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆ కుటుంబాల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నగేష్, భూక్యా రమేష్, ఎస్.లక్ష్మి, అలేటి శ్రీను, ఇందిరా, సూరం ఐలయ్య, శ్రీ రాములు, రమేష్ బాబు, నాగ కృష్ణ, బాల కృష్ణ, ముక్తేశ్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



## అధైర్య పడవద్దు.... అండగా ఉంటాం

- **ఎమ్మెల్యే కూనంనేని**

**టీ.మీడియా,అక్టోబర్31,కొత్తగూడెం:**

నియోజకవర్గ పరిధిలోని సుజాతనగర్ మండలంలో మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు, వరదలతో వేలాది ఎకరాల పంటలు దెబ్బతిన్నాయని విషయాన్ని తెలుసుకుని దెబ్బతిన్న పంట పొలాలను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు పరిశీలించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారీ వర్షాలు, వదల కారణంగా జరిగిన పంటల నష్టంపై అధికారులు సర్వే చేసి ప్రభుత్వానికి పూర్తి నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశిస్తూ , ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారాన్ని పంపిణీ చేసే విధంగా కృషి చేస్తానని ఆయన అంటూ అధైర్య పడకండి అండగా ఉంటామని రైతులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె. సాబీర్ పాషా, , తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడివో భారతి, వ్యవసాయశాఖ అధికారిని నర్మదా,మండల అధికారులు , సిపిఐ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## సామినేని రామారావుకు చంద్రావతి నివాళి



**టీ.మీడియా,అక్టోబర్31, ఖమ్మం :**చింతకాని మండలం, పాతర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్, సీపీఎం సీనియర్ నేత సామినేని రామారావు దారుణ హత్యను డా. బానోత్ చంద్రావతిలి తీవ్రంగా ఖండించారు. ఈరోజు ఖమ్మంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో ప్రజల సందర్శనార్థం ఉంచిన ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డా. చంద్రావతి మాట్లాడుతూ, సామినేని రామారావు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడిన గొప్ప నాయకుడు. ఆయన హత్య ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి. ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఈ హత్యకు కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలి," అని డిమాండ్ చేశారు. రామారావు తో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.లి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## సామినేని రామారావు హత్య కేసు

**-చేధించేందుకు ఐదు ప్రతేక బృందాలు**



**టీ.మీడియా,అక్టోబర్31, ఖమ్మం :**చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున సుమారు 5:30 సమయంలో హత్యకు గురైన సామినేని రామారావు హత్య కేసును పోలీస్ శాఖ సీరియస్ తీసుకోవడంతో పాటు ఐదు ప్రతేక బృందలను ఏర్పాటు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. హత్య జరిగినట్లు సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్లూస్, వివరాలు సేకరించారని తెలిపారు. దర్యాప్తులో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని అప్పటి వరకు అందరూ సమన్వయం పాటించాలని అన్నారు. ఊహాజనితమైన కథనాలు, తప్పుడు ప్రచారాలు, ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని సూచించారు.

## కాపు సీతాలక్ష్మి కు పితృవియోగం

**- మాజీ ఎంపీ నామ సంతాపం**



**టీ.మీడియా,అక్టోబర్31,ఖమ్మం** :కొత్తగూడెం మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి తండ్రి కల్లూరు మున్సిపాలిటీ వాస్తవ్యులు సత్యనారాయణ మరణవార్త తెలిసి బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. సత్యనారాయణ మరణం బాధాకరమని పేర్కొన్న నామ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం కలిగించాలని ప్రార్థించారు.

## సీపీఎం నేత దారుణ హత్య

**మాజీ ఎంపీ నామ ఖండన**



**టీ.మీడియా,అక్టోబర్31,ఖమ్మం :**జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో సీపీఎం సీనియర్ నేత సామినేని రామారావు హత్యకు గురికావడం పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు.

ప్రశాంతంగా ఉంటున్న ఖమ్మం లో హత్య రాజకీయాలు సరికావు అని తెలిపారు. ప్రజాస్వామ్యంలో విభిన్న అభిప్రాయాలు సహజం కాని, వాటిని హింసతో ఎదుర్కోవడం ప్రమాదకరం అని నామ పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన దోషులను త్వరితగతిన పట్టుకొని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇటువంటి దారుణ సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకోవాలని కోరారు. రామారావు మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులకు నామ నాగేశ్వరరావు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.



## జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు

**టీ.మీడియా,అక్టోబర్31,ఏటూరునాగారం:** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సమైక్యత దినోత్సవ కార్యక్రమానికి చరిత్ర విభాగ అధిపతి సిహెచ్. వెంకటయ్య అధ్యక్షత వహించి వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి మాలధారణ చేసి అయిన మాట్లాడుతూ... జాతీయ సమైక్యతకు వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని తెలియజేస్తూ భారత స్వాతంత్ర్య అనంతరం 560కి పైగా ఉన్న సంస్థానలను ఒప్పించి మెప్పించి (సామ,దాన, భేద, దండోపాయలు) ప్రయోగించి సమైక్య భారత దేశాన్ని సాధించారని పేర్కొన్నారు.అదే విధంగా హైదరాబాద్ సంస్థానాన్ని(రాజ్యాన్ని) భారత యూనియన్ లో ఆపరేషన్ పోలో(సైనిక చర్య)జరిపి 1948 సెప్టెంబర్ 17లో సమైక్య భారత దేశంలో విలీనం చేయటంలో ముఖ్యపాత్ర వహించారని కొనియాడారు.



## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి

**ఎస్పీ రోహిత్ రాజు**

**టీ.మీడియా,అక్టోబర్31,కొత్తగూడెం** :పదవీ విరమణ పొందిన భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై వెంకటేశ్వరరావును ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్‌లిభద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ ఈ రోజు పదవీ విరమణ భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై వెంకటేశ్వరరావు గారిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారు ఈ రోజు ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేస్తూ ఈ రోజుతో పదవీ విరమణ పొందారు.36 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో సేవలందించిన వెంకటేశ్వరరావు గారి సేవలు ప్రశంసనీయం అని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బంది తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని అన్నారు.గత 36 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ తాము సాధించిన అనుభవాన్ని ఈ రోజు పదవీ విరమణ పొందిన వెంకటేశ్వరరావు గారు ఎస్పీ గారికి వివరించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ మల్లయ్య స్వామి,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షులు ఏసోబు మరియు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారయత్నం.

**టీ.మీడియా,అక్టోబర్31,చౌటుప్పల్ :** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో శుక్రవారం దారుణం చోటుచేసుకుంది. ఉత్తరప్రదేశ్‌కి చెందిన ఓ కుటుంబం సమీపంలోని ఓ రసాయన పరిశ్రమలో పనిచేస్తూ స్థానికంగా నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో తండ్రి పరిశ్రమకు వెళ్ళగా.. తల్లి ఇంటి దగ్గరే ఉంది. ఇంటి బయట దుస్తులను శుభ్రం చేస్తుండగా మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు నాలుగేళ్ల చిన్నారికి చాక్లెట్ ఆశ చూపి అత్యాచారయత్నం చేసేందుకు ప్రయత్నించారు. వారు కూడా ఇక్కడ రసాయన పరిశ్రమలో దినసరి కూలీలుగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో ఇది పసిగట్టిన తల్లి, సమీప వ్యక్తులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పొలాల్లో మోటార్ల దొంగతనం.. ఆవేదనలో రైతు



**టీ.మీడియా,అక్టోబర్31,మరిపెడ**: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల నిలకుర్తి గ్రామపంచాయతీ లో పంటలకు నీటి తడులందించేందుకు పొలాల్లో బోరు బావులకు అమర్చిన విద్యుత్ సబ్మెర్సిబుల్ మోటర్ను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. ఈ ఘటనతో రైతు ఆందోళనకు గురవుతున్నాడు. బాధితుల కథనం మేరకు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లోని నీలకుర్తి గ్రామ పంచాయతీకి చెందిన ఘనపరపు మల్లయ్య పరిధిలో పొలం సాగు చేస్తుండగా పోలానికి తడులను అందించేందుకు పొలంలో బావిలో 5 హెచ్ పి సామర్థ్యం కలిగిన ఒక మోటర్ ను అమర్చాడు. రోజులా గే శుక్రవారం ఉదయం పొలం వద్దకు వెళ్లి మోటర్ ఆన్ చేసేందుకు ఉపక్రమించగా మోటార్ విడిభాగాలుగా కనిపించడంతో సూరికి గురైనట్టు గుర్తించాడు.5హెచ్ పి మోటార్ విలువ 15 వేల వరకు ఉంటుందని రైతు తెలిపారు. చోరీపై రైతు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి

**చింతూరు.. టీ.మీడియా,అక్టోబర్31,చింతూరు:**దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం చింతూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సెంటర్లోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అహ్మద్ అలి మాట్లాడుతూ ఇందిరాగాంధీ సేవలను కొనియాడారు. పేదల అభివృద్ధి కోసం ప్రధానీఇందిరాగాంధీ పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ప్రతి కార్యకర్త ఇందిరాగాంధీ ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐ యన్ టీ యు సి ప్రెసిడెంట్ అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

# తీవ్రంగా గాయపరిచిన వ్యక్తికి జైలు శిక్ష

**టీ.మీడియా,అక్టోబర్31,కొత్తగూడెం లీగల్:** కొత్తగూడెం ఒక వ్యక్తిని తీవ్రంగా గాయపరిచిన కేసులో వ్యక్తికి జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కె.కిరణ్ కుమార్ శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం గిరిప్రసాద్ కాలనీ కి చెందిన మునుగుపాటి మంగమ్మ తన ఫిర్యాదులో, కోటమ్మ అనే మహిళా తన భర్త రాంబాబుతో అక్రమ సంబంధం పెట్టుకొని అదే కాలనీలో ఇల్లు కట్టించి ఉంచాడని కోటమ్మ వేరే వ్యక్తి గోరంట్ల లక్ష్మీనారాయణ అనే వ్యక్తితో అక్రమ సంబంధం ఏర్పరచుకొని తన భర్తను రావద్దు అని చెప్పగా అప్పటినుండి తన భర్త వెళ్లడం మానేసి తన తోటే ఉంటున్నాడని, ఈ క్రమంలో ఒక నెల రోజుల క్రితం తన భర్త కోటమ్మ ఇంటి ముందు నుంచి వెళు _ండగా లక్ష్మీనారాయణ కోటమ్మ ఇంటి వద్ద ఉండటం చూసి కోటమ్మను పిలిచి ఇది నేను కట్టించిన ఇల్లు ఉంటే నువ్వు ఇంట్లో ఉండు లక్ష్మీనారాయణ ఉండటానికి వీలులేదని మందలి%శీ%చిన విషయం ఇద్దరు మనసులో కక్ష ఉంచుకొని తన భర్తను ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో 2019 జూన్ 24 న మధ్యాహ్నం తన భర్త పని ముగించుకొని ఇంటికి వస్తుండగా తన భర్తను చంపాలని ఉద్దేశంతో గోరంట్ల లక్ష్మీనారాయణ తన దగ్గర దాచిన కత్తితో తన భర్త రాంబాబు ను పొడిచాడు. రక్త గాయాలైనయని తనకు తెలవగా నే వెంటనే కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించానని చుట్టుపక్కల వారు చూడగా వాళ్ళు ఇద్దరు పారి పోయినారని లక్ష్మీదేవి పల్లి గిరి ప్రసాద్ కాలనీకి చెందిన గోరంట్ల లక్ష్మీనారాయణ, పునుగుపాటి కోటమ్మల పై చూంచుపల్లి పి.యస్.లో అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ కే. నరేష్ కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి, దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జి షీట్ దాఖలు చేశారు .కోర్టులో 9 మంది సాక్షుల విచారణ అనంతరము గోరంట్ల లక్ష్మీనారాయణ పై నేర%శీ% రుజువు కాగా మూడు సంవత్సరముల కారాగార శిక్ష , రూ.10,000/- జరిమానా చెల్లించాలని లేనియెడల మూడు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. పునుగుపాటి కోటమ్మ పై నేరం రోజు కాలేదని కేసు కొట్టి వేశారు. కారం రాజారావు ప్రాసిక్యూషన్ ను నిర్వహించారు. ప్రస్తుత లక్ష్మీదేవి పల్లి ఎస్సై జి.రమణారెడ్డి, కోర్టు నోడల్ ఆఫీసర్ డి.రాఘవయ్య, కోర్టు లైజాన్ ఎం.శ్రీనివాస్( కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సి.ఎస్. అశోక్ లు సహకరించారు.



## పోలీసుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ ..

**టీ.మీడియా,అక్టోబర్31,చింతూరు:**పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా చింతూరులో శుక్రవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ పోలీస్ స్టేషన్ నుండి చింతూరు రాజీవ్ సెంటర్ వరకు నిర్వహించారు. మానవహారం కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ గోపాలకృష్ణ, ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ పి. దివాకర్, ఏఎస్ఐ దొర, సిఆర్పిఎఫ్ సిబ్బంది, ఏఎన్ఎస్ స్పెషల్ పార్టీ పోలీసులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి గల్లంతైన శ్రీనివాస్ మృతదేహం లభ్యం



**టీ మీడియా అక్టోబర్ 31 కామేపల్లి** :మండలంలోని పాత లింగాల పెద్ద చెరువు సమీపంలో వాగులోకి చేపల వేటకు వెళ్లి గురువారం గల్లంతైన గోవింద్రాల కు చెందిన భానోత్ శ్రీనివాస్ (30) మృతదేహం శుక్రవారం ఉదయం లభ్యం అయింది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పాత లింగాల పెద్ద చెరువు అలుగుపడటంతో గోవింద్రాలకు చెందిన భానోత్ శ్రీనివాస్ చేపలు పట్టేందుకు తన ఇంటి వద్ద నుండి బయలుదేరి వెళ్ళాడు. ప్రమాదవశాత్తు వాగులో కాలు దారి గల్లంతయ్యాడు. గురువారం రాత్రి నుండి శుక్రవారం వరకు అతని ఆచూకీ కోసం పోలీసులు బంధువులు గాలించారు. మృతి చెందిన శ్రీనివాస్ పాత లింగాల గ్రామ వాగు సమీపంలో విగతజీవిగా పడి ఉన్నాడు. దీంతో పోలీసులు గ్రామస్తులు బయటికి తీసి పోస్టుమార్టానికి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.




## ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలి : సిఐ గోపాల కృష్ణ

**.టీ.మీడియా,అక్టోబర్31,చింతూరు:**ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని చింతూరు గోపాలకృష్ణ పేర్కొన్నారు. రాష్ట్రీయ ఎక్త దివస్, సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా శుక్రవారం చింతూరులో 2కే రన్ నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థులచే మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ గురించి మాట్లాడుతూ దేశాన్ని ఏకంగా చేసిన లోహపురుషుడని ఆయన చేసిన కృషిని గుర్తు చేశారు. సామాజిక సామరస్యం, జాతీయ భద్రత కాపాడుకోవడంలో ఆయన చేసిన పాత్రను వివరించారు. యువత ఐక్యత, సమగ్రత ప్రజాసేవ ల ప్రేరణను పటేల్ జీవితం నుండి పొందాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేశ ఐక్యత గూర్చి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఎస్సై పి రమేష్, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్. పి దివాకర్, ఏ ఎస్ ఐ దొర, పోలీస్ స్టేషన్ సిబ్బంది, సీఆర్పీఎఫ్, ఏఎన్ఎస్ పార్టీ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో ఘనంగా ఇందిర గాంధీ వర్ధంతి

**టీ మీడియా, అక్టోబర్ 31,సింగరేణి(కారేపల్లి):** మాజీ దివంగత ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని శుక్రవారం కారేపల్లిలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఇందిరాగాంధీ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి



నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల మాట్లాడుతూ దేశ సమైఖ్యత కోసం ఇందిరాగాంధీ ప్రాణాలర్పించారన్నారు. దేశ రక్షణ, అభివృద్ధికోసం దృఢమైన నిర్ణయాలు తీసుకోని ఉక్కు మహిళగా పేరుగాంచారన్నారు. గరీబ్ హటావో, బ్యాంకుల జాతీయం, 20 సూత్రాలంటి విప్లవాత్మక చర్యలు చేపట్టి దేశాభివృద్ధికి బాటలు వేశారని కొనియాడారు. ఈకార్యక్రమంలో అత్మకమిటి డైరక్టర్ రాజ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు దారావత్ భద్రునాయక్, పొలగాని శ్రీనివాస్, ఎండీ.హనీఫ్, వాంకుడోత్ గోపాల్, ఆదెర్ల రాములు, షఫీ, మసీద్‌పాషా, అజ్మీర నాగేశ్వరరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి లో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

**టీ మీడియా, అక్టోబర్ 31, సింగరేణి (కారేపల్లి) :** కేంద్ర లోని బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక హక్కులను కాలరాస్తుందని ఏఐటీయూసీ జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు రావి శివరామ కృష్ణ అన్నారు. ఏఐటీయూసి 106వ అవిర్భావ దినోత్సవాన్ని కారేపల్లి, కారేపల్లి క్రాస్ రోడ్, సీతారాంపురం,మాదారం డోలమైట్ మైన్స్ లో నిర్వహించారు. ఈసందర్భంగా రావి శివరామ కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లు ద్వారా కార్మిక హక్కులకు భంగం వాటిల్లుతుందని కార్మికులు సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు, వేతనాలు పెంచుకునే హక్కులను పూర్తిగా కోల్పోతారన్నారు. కార్మిక సంఘాలనే లేకుండా చేయటం ద్వారా ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ వ్యక్తులకు అప్పచెప్పే కుట్ర జరుగుతుందన్నారు. మాదారం డోలమైట్ ప్రయివేట్ పరం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కాపాడుకోవాల్సిందేనన్నారు. కనీస వేతన చట్టం ప్రకారం ప్రతి అసంఘటిత కార్మికుడికి రూ.26 వేలు వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆటో కార్మికులు రాష్ట్రంలో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని వారి సంక్షేమం కోసం బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ, జిల్లా సమితి సభ్యులు ఉంగరాల సుధాకర్, నాయకులు తాతా వెంకటేశ్వర్లు మండల సహాయ కార్యదర్శి చెన్నంశెట్టి భూషయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పుచ్చకాయల శ్రీనివాసరావు, వడ్డే వెంకటయ్య, ఏఐటీయూసీ నాయకులు బమ్మల కృష్ణ, అమీర్, జానీ, బట్టు శ్రీనివాస్, చిప్పలపల్లి సాగర్, చిలుముల వీరయ్య, జి.రవి, కంసాని ఉపేందర్, ఎస్ కృష్ణమూర్తి, వై శ్రీను, రేఖ ప్రసాద్, సందీప్, బాలు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు సమ్మేళన విరాళం

**టీ మీడియా అక్టోబర్ 31 ముదిగొండ** :మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం, పమ్మిలో పాఠశాల 1996-1997 సంవత్సర 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ పాఠశాలకు బీరువా. టేబుల్స్, చెయర్స్, స్టాండ్ ఫ్యాన్ లను విరాళంగా అందజేశారు. గత జూలై 6, 2025న జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమంలో, పాఠశాలకు విరాళం ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నట్టు ఆ బ్యాచ్ విద్యార్థులు తెలిపారు. ఆ వాగ్దానం ప్రకారం, ఇప్పుడు ఈ విరాళం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 1996-1997 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పెంటి హరి ప్రసాద్, సామినేని గోపి , మహేశ్వరపు ఉపేంధర్, బుగ్గవీటి చిరంజీవి, షేక్ నాగుల్ మీరా, రాయబారపు రమేష్, అన్నెగాని రమేష్ తధితరులు పాల్గొని పాఠశాల పట్ల తమ ప్రేమను, కృతజ్ఞతను వ్యక్తం చేశారు.

## రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్లే

పాల్గొనేందుకు చొరవ తీసుకొని సిబ్బందితో ప్రజలకు అవగాహన కల్పించిన సీఐ. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన కార్యక్రమంలో పార్టీలకతీతంగా అధిక సంఖ్య లో పాల్గొన్న ముదిగొండ మండల నాయకులు, ప్రజలు, యువకులు. పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ముదిగొండ మండల ప్రజలు, నాయకులు, యువకులకు ధన్యవాదాలు తెలిపిన సిఐ మురళి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## చింతూరు పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి మెమొంటో లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ గోపాలకృష్ణ, ఎస్సై పి రమేష్, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ దివాకర్, ఏఎస్ఐ దొర, పోలీస్ సిబ్బంది,సి ఆర్ పిఎఫ్ సిబ్బంది, ఏఎన్ఎస్ పార్టీ స్పెషల్ పోలీసులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తుపాన్ బాధిత రైతులను ఆదుకోవాలి

### తేమ పత్తిని సీసీఐ కొనుగోలు చేయాలి

### - సీపీఐ(ఎం) నేత మూడ్ శోభన్

**టీ మీడియా, అక్టోబర్ 31, సింగరేణి (కారేపల్లి) :** తుఫాను ప్రభావంతో నష్టపోయిన బాధిత రైతులను ఆదుకోవాలని, నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. శుక్రవారం సింగరేణి



మండలంలోని ఉసిరికాయలపల్లిలో తుఫాన్‌తో దెబ్బతిన్న పంటలను సీపీఐ(ఎం) బృందం పరిశీలించింది. నష్టపోయిన రైతులను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మూడ్ శోభన్ మాట్లాడుతూ మొంథా తుఫాన్ రైతులకు తీరని అన్యాయం చేసిందన్నారు. రూ. వేలాది పెట్టుబడిన పెట్టిన రైతులు పంట చేతికి వచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యాలతో పంటలు దెబ్బతిని రైతులు ఆర్థికంగా నష్టం పోతున్నారన్నారు. పత్తి చెట్టుమీదనే తడిసి ముద్ద అయిందని, వరి నెలబారిన పడిందని తెలిపారు. రైతు ఎకరాకు రూ. 30వేల నుంచి రూ.40 వేల పెట్టుబడి పెట్టారని వారికి తీరని వ్యధను తుపాన్ తీసుకవచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపించి పంట నష్టాన్ని అంచానా వేయించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన పంటలకు ఎకరానికి రూ.30 వేల పరిహార అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తడిసిన పత్తి, ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేసి ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, వైరా డివిజన్ కమిటి సభ్యులు వజ్జా రామారావు, మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్, నాయకులు తేజవత్ చందర్, దాసరి సైదులు, భూక్యా వీరు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరుల రక్తదాన శిబిరంలో మండవ యువత



**టీ మీడియా ,అక్టోబర్ 31, ముదిగొండ :** మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి ప్రక్కనే ఉన్న నెలకొండపల్లి మండలంలో వ్యవసాయ మార్కెట్ కేంద్రంలో పోలీస్ అమరవీరుల సంస్కరణ దినం సందర్భంగా నేలకొండపల్లి కేంద్రం వ్యవసాయ మార్కెట్ లో పోలీస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం కు అపూర్వ స్పందన లభించింది.ఈ శిబిరంలో ముదిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ సిబ్బందితో పాటు మండలంలో అన్ని గ్రామాలయువత పాల్గొనడం జరిగింది . యువత ప్రతీవక్కరు పెద్దఎత్తున రక్త దానం చేశారు.ఈ సందర్భంగా సీఐ వడ్డేపల్లి మురళి మాట్లాడుతూ అనేక సందర్భాలలో రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు రక్తం అందక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని, రక్తాన్ని దానం చేస్తే ఆపద సమయంలో ఆదుకొని మరొకరి ప్రాణం కాపాడిన వారు అవుతారని యువతకు తెలియజేశారు.రక్తదాన సభలో పాల్గొన్న యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దమండవ యువత,ముత్తారం యువత, వివిధ గ్రామాల యువత, పఠాన్ హుస్సేన్ మియా, ఎర్రగుంట్ల గోపి, బాబా, అనిల్, నవీన్, గణేష్,బాషా , కుక్కల రాంబాబు,శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది..

## దారుణ హత్య

హత్య చేశారని సిపికి వివరించింది. దీంతో సిపి స్పందిస్తూ సామినేని రామారావు హంతకులను పట్టుకొని చట్టపరంగా శిక్షిస్తామని, మీ కుటుంబానికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. రామారావుకు చెందిన షాపింగ్ కాంప్లెక్స్ భవనంపై హంతకుల చెప్పులు కూడా ఉన్నాయి.